Namasthe Telangana Dt 14/10/16.



ఖైరతాబాద్‌లో పేవర్‌బ్లాక్స్‌తో నిర్మిస్తున్న రోడ్లను పరిశీలిస్తున్న హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

వర్షపు నీరు ఇంకేలా పేవర్ బ్లాక్స్ 20

# వర్షపునీరు ఇంకేలా పేవర్‌బ్లాక్స్



పనులను పరిశీలిస్తున్న హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్.రెడ్డి

- రూ. 20 కోట్లతో రోడ్ల మరమ్మతులు
- టెండర్లు ఆహ్వానించిన మెట్రో
- ఈనెల 15న టెండర్ల ఓపెన్

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: రోడ్లపై నీళ్లు నిల్వకుండా ఉండేందుకు శాశ్వతంగా పేవర్‌బ్లాక్‌లతో రోడ్ల మరమ్మతులు చేపట్టారు హెచ్ఎంఆర్ అధికారులు. ముంబైసహా యూరోపియన్ దేశాల్లో ఈ తరహా బ్లాక్‌లను నిర్మించి నీళ్లు నిల్వకుండా చర్యలు తీసుకుంటున్నారు. నీళ్లు ఇంకిపోవడానికి ప్రత్యేకంగా బ్లాక్‌లను తయారుచేసి రోడ్లపై ఏర్పాటు చేస్తున్నారు. ఇదేతరహాలో హైదరాబాద్ రోడ్లపై సైతం ప్రయోగిస్తున్నారు. ఎప్పుడు వర్షం.. వరదనీరు ఇంకుతున్న ఖైరతాబాద్‌లో తొలిసారిగా పేవర్‌బ్లాక్‌లతో పటిష్టంగా రోడ్ల మరమ్మతులు చేపట్టారు. ఇక్కడ నిర్మిస్తున్న పేవర్‌బ్లాక్‌ను హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఇటీవలి కుండపోత వర్షాలతో ధ్వంసమైన రోడ్ల మరమ్మతులు చేపట్టడానికి హెచ్ఎంఆర్ ముందుకొచ్చింది. రూ.20 కోట్లతో రోడ్ల మరమ్మతులను చేపట్టబోతున్నారు. ఇప్పటికే టెండర్లు ఆహ్వానించిన మెట్రో-ఈనెల 15న టెండర్లను తెరబోతోంది. 10 రోజుల్లోగా తారురోడ్ల మరమ్మతులను పూర్తిచేస్తామని హెచ్ఎంఆర్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. మియాపూర్, కూకట్‌పల్లి మార్గంలో జాతీయ రహదారుల విభాగం, సికింద్రాబాద్ ఓలిఫెంటా, గ్రీన్‌ల్యాండ్స్, అమీర్‌పేట, యూసుఫ్‌గూడ ప్రాంతాల్లో ఎల్అండ్‌టీలు రోడ్ల మరమ్మతులను చేపట్టబోతున్నాయి.

**పేవర్‌బ్లాక్స్ నిర్మించే ప్రాంతాలు..**

ఖైరతాబాద్ జంక్షన్, జూబ్లీహిల్స్ పెద్దమ్మగుడి, మాదాపూర్ స్టేషన్, జూబ్లీహిల్స్ రోడ్ నెం- 36

**రోడ్లు మరమ్మతులు చేసే ప్రాంతాలు..**

- కారిడార్1లో.. ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్-చాదర్‌ఘాట్, రంగ్‌మహల్ జంక్షన్- ఖైరతాబాద్, నాంపల్లి - పంజాగుట్ట , ఎస్సార్‌నగర్ - కూకట్‌పల్లి.
- కారిడార్2లో సికింద్రాబాద్, ముషీరాబాద్ -ఆర్టీసీక్రాస్‌రోడ్ - బడిచౌడి, పుత్లిబౌలి జంక్షన్.
- కారిడార్-3లో సికింద్రాబాద్ - బేగంపేట-జూబ్లీహిల్స్ రోడ్‌నెం 5-రోడ్ నెం-36.